# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 16 అక్టోబర్ 2024 Digital Edition


# దేశభద్రత చాలా ముఖ్యం..





## రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరిస్తాం: సీఎం రేవంత్

ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు.వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు.హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం ను చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధి అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్ధాలు చెబుతున్నారు" అని సీఎం రేవంత్ విమర్శించారు.

# భారీ సంఖ్యలో వాట్సప్ ఖాతాలపై నిషేధం


ప్రజా గొంతుక డెస్క్ వాట్సప్ సంస్థ భారీ సంఖ్యలో వాట్సప్ ఖాతాలపై నిషేధం విధించింది. ఒక్క నెలలోనే 80 లక్షలకు పైగా ఖాతాలను బ్యాన్ చేసింది. మెటాకు చెందిన మెసేజింగ్ యాప్ వాట్సప్ను మన దేశంలో కోట్లాది మంది వినియోగిస్తున్నారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు దీన్ని అడ్డాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా మోసాలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ఖాతాలపై వాట్సప్ నిషేధం విధించింది. ఒక్క ఆగస్టులోనే సుమారు 80 లక్షల ఖాతాలను బ్యాన్ చేసింది. తమ ప్రైవసీ పాలసీని ఉల్లంఘించినందుకు గానూ ఈ చర్యలు చేపట్టినట్లు వాట్సప్ తెలిపింది.ఐటీ యాక్ట్, 2021 నిబంధనలను అనుసరించి ఆగస్టు నెలలో భారీ సంఖ్యలో ఖాతాలపై నిషేధం విధించినట్లు వాట్సప్ తెలిపింది. మొత్తం 84.58 లక్షల ఖాతాలపై చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ఇందులో సుమారు 16.61 లక్షల ఖాతాలను ముందు జాగ్రత్త చర్యగా బ్యాన్ చేశామని తెలిపింది. మోసానికి ఆస్కారం ఉండే బల్క్ మెసేజ్లు లేదా అసాధారణ మెసేజ్లలను వాట్సప్ తన ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా ముందుగానే గుర్తించి ఈ చర్యలు చేపట్టింది. అలాగే, ఆగస్టు నెలలో గ్రీవెన్స్ మెకానిజం ద్వారా యూజర్ల నుంచి 10,707 ఫిర్యాదులు అందినట్లు వాట్సప్ వెల్లడించింది.వాట్సప్ టర్మ్స్ అండ్ కండీషన్లను ఉల్లంఘించినందుకు గానూ వాట్సప్ ఈ తరహా చర్యలు తీసుకుంటుంది. మోసం లేదా తప్పుడు సమాచారం చేరవేతకు బల్క్, స్పామ్ మెసేజులు పంపించడం నిబంధనలకు విరుద్ధం.స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా వాట్సప్ చర్యలు తీసుకుంటుంది.




# కుండపోత వర్షం ధాటికి సెల్ ఫోన్ సిగ్నల్స్ కు అంతరాయం

ప్రజా గొంతుక డెస్క్

తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుంది. మరో 24 గంటల పాటు ఇదే స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. చెన్నై నగరంలో ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి టీ నగర్, వెలచేరి, పురుషవాకం, అన్నా నగర్, కోయంబేడు సహా ఇతర లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో అలర్ట్ అయిన తమిళనాడు ప్రభుత్వం.. చెన్నై సిటీలోని సబ్ వేలను మూసి వేసింది. దీంతో పాటు మెట్రో ట్రైన్ సేవలు తాత్కాలికంగా రద్దు చేసింది.ఇక, పలు చోట్లా రోడ్లపైకి మెడ లోతు వరకు వరద నీరు చేరింది. కుండపోత వర్షం ధాటికి సెల్ ఫోన్ సిగ్నల్స్ కు అంతరాయం కలిగింది. ఇక, సిగ్నల్ ఇష్యూ రాకుండా ఎయిర్టెల్, జియో, బీఎస్ఎన్ఎల్, వొడాఫోన్ తో పాటు ఇతర సంస్థల ప్రతినిధులతో అధికారుల అత్యవసర సమావేశం అయ్యారు. అలాగే, కమాండ్ కంట్రోల్ రూమ్ లో నుంచి భారీ వర్షాలను రాష్ట్ర డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ పర్యవేక్షిస్తున్నారు.



# ఈవీఎంలను రిగ్గింగ్ చేయడం అసాధ్యం

ప్రజా గొంతుక డెస్క్ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసిందంటూ కాంగ్రెస్ ఆరోపణలు చేసింది. హర్యానా ఫలితాలను అంగీకరించబోమని స్పష్టం చేసింది. అంతేకాకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సీఈసీ రాజీవ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. ఈవీఎంల ట్యాంపరింగ్పై కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఈవీఎంలను రిగ్గింగ్ చేయడం అసాధ్యం అని రాజీవ్ కుమార్ కొట్టిపారేశారు. ఇక ఎగ్జిట్ పోల్స్తో ఈసీకి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. అయినా కూడా ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే వారు స్వీయ నియంత్రణ పాటించాలని ఆయా సంస్థలకు ఎన్నికల సంఘం సూచించింది.మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగుతోంది. జార?ండ్లో మాత్రం రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. నవంబర్ 13, 20న ఓటింగ్ జరుగుతోంది. ఇక మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి.ఇటీవలే హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికలు ముగిశాయి. అయితే ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా కాంగ్రెస్ వైపే మొగ్గుచూశాయి. హస్తం పార్టీదే అధికారం అంటూ ఆయా సంస్థలు ఊదరగొట్టాయి. తీరా.. ఫలితాలు వచ్చేసరికి అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ముచ్చటగా మూడోసారి హర్యానాలో బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. ఇక జమ్మూకాశ్మీర్లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లుగా ఫలితాలు రాకపోయే సరికి.. కాంగ్రెస్ ఆరోపణలు చేసింది. ఎన్నికల సంఘం మాత్రం కొట్టిపారేసింది.




# ఇకపై నేరుగా ఉద్యోగాలు' మంత్రి సీతక్క

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి సీతక్క దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక జాబ్ పోర్టల్ను ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా దివ్యాంగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే నేరుగా ఉద్యోగం పొందే అవకాశం ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పది మందికి మహిళా సంక్షేమ శాఖలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. వికలాంగులకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఇతర అభ్యర్థులతో పో పడాలంటే వారు మరింత పోరాడాల్సి ఉంటుందని అన్నారు. వైకల్యం మన చేతుల్లో లేదు. పోషకాహార లోపం వ్యక్తులను వికలాంగులను చేస్తుంది. అలాంటి వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వెబ్సైట్ను ప్రారంభించాలని నిర్ణయించింది. ప్రైవేటు ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల కోసం దివ్యాంగ అభ్యర్థులు ఆయా సంస్థల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్లైన్లో నేరుగా దరఖాస్తు చేసుకునేలా జాబ్పోర్టల్ను అందుబాటులో తెచ్చామన్నారు.



ప్రజా గొంతుక
బుధవారం 16 అక్టోబర్ 2024

# భారతరత్న డా.ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ అక్టోబర్15:హైదరాబాద్




భారత క్షిపణి పితామహుడు,మాజీ రాష్ట్రపతి, భారతరత్నడా.ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుడికిఘన నివాళులు అర్పిస్తున్నాను..గంగుల అంజలి యాదవ్ వైస్ చైర్మన్ అఖిలభారత అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ - (కేకేసి) తెలంగాణ

# రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన పలువురు నేతలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 15:



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంగళవారం నాడు కలవడం జరిగింది. శివంపేట మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నర్సాపూర్ ఆత్మ కమిటీ తాజా మాజీ చైర్మన్ గోరే వెంకటరెడ్డి, నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ అశోక్ గౌడ్, హైదరాబాద్ నగరంలోని కోకాపేటలోని హరీష్ రావు నివాసంలో కలిసి దసరా పండగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. హరీష్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి,అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా పనిచేయవలసిందిగా నిజానిర్దేశం చేశారు.

## అక్రమ ఇసుక రవాణాను ఉక్కు పాదంతో అణిచివేస్తాం

బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్




ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించిన్నట్లు ఆయన తెలిపారు.ఎవరైనా ఇసుకతో పట్టుబడితే కేసు నమోదు చేసి,వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# టి యు సి ఐ లో ఇఫ్ట్ విలీన సభను జయప్రదం చేయండి

సి వై పుల్లయ్య...
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్




అక్టోబర్ 20-2024వ తేదీన హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టి యు సి ఐ లో ఇఫ్ట్ విలీన సభ జరుగుతుందని, ఈ సందర్భంగా ఆ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు వైరా విక్రమ్ భవన్లో ఇఫ్ట్ ఏరియా కమిటీ సమావేశం అధ్యక్షులు బండారు భద్రయ్య అధ్యక్షత న జరిగింది.ఈ సమావేశంలో ఇఫ్ట్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడానికి నాలుగు లేబరు కోడులను తీసుకొచ్చిందని అన్నారు. వీటిని రద్దు చేయడానికి కార్మిక లోకం ఐక్యంగా పోరాటాలు చేయాలి అని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను పోరాడకుండా ఆకులను కాల రాస్తుందని తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో నిర్భంది స్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎఫ్టియుకు కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఘనమైన చరిత్ర ఉందని,1978లో అయ్యప్పతో ఏర్పడి సుదీర్ఘ కాలం కార్మిక హక్కుల కోసం పోరాడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైరా ఏరియా కార్యదర్శి ఎలదండి బాబు,నాయకులు ఆకుల వెంకన్న, గొలుసు నాగేశ్వరావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా గుర్రంపోడు ఎస్సై సస్పెన్షన్

(ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్15:నల్లగొండ జిల్లా)



నల్లగొండ జిల్లా గుర్రంపోడు ఎస్ఐ నారాయణరెడ్డి సస్పెండ ఓ మహిళ హత్య కేసును ఆత్మహత్య కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఎస్ఐ పై అభియోగం ఎస్పీ శరత్ చంద్రపవార్ నివేదికతో ఐజీ సత్యనారాయణ చర్యలు నిష్పక్షపాతంగా లోతు దర్యాప్తు చేసిన ఎస్పీ శరత్ చంద్రపవార్ సీఐ ధనుంజయ్ గౌడ్ తో పాటు ఓ కానిస్టేబుల్ పైనా కొనసాగుతున్న విచారణ...

# ఎమ్మెల్యే కు దసరా శుభాకాంక్షల వెల్లువ

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, ప్రజలందరికీ జీవితాల్లో కూడా చీకటి రోజులు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య


ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//



అమ్మపురం గ్రామ శివారు పిట్టల గూడెంనకు చెందిన గుజరాతి లక్ష్మయ్య వయసు 20 సం:నిన్న తేదీ రోజున సాయంత్రం 4:30 గంటలకు పిట్టలగూడెం పక్కన నీళ్ల కెనాల్ దగ్గర మోనోఫాస్ పురుగుల మందు తాగాగ వెంటనే చుట్టుపక్కల వారు గమనించి జనగామ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం 6 గంటలకు చనిపోయాడు. మృతుడి తండ్రి గుజరాతి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ,మృతుడు గత రెండు సంవత్సరాల నుండి బంధువుల అమ్మాయిని ప్రేమించడం మరియు ఆ అమ్మాయి పెళ్లికి నిరాకరించడం వలన ప్రేమ విఫలమైనందుకు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అనిఎస్సై %చీ%. నగేష్ అన్నారు.

# సిద్దాపూర్ భూసేకరణలో జరిగిన అక్రమణాలపై విచారణ చేయండి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్దాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం జరిగిన భూ సేకరణలో అవకతవకలపై మరోసారి విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 252, 278, మరియు 361లలో సుమారు 230 ఎకరాల భూమి ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి కోసం సేకరించారు. ఈ భూమిలో 140 ఎకరాల భూమి అసైన్ భూమి, మిగతాది ప్రభుత్వ భూమిగా ఉంది.వీరికి సంబంధించి 2021 జనవరిలో ఫాం-సి నోటిఫికేషన్ జారీ చేయగా, 250 మంది రైతుల నుంచి సుమారు 240 ఎకరాల భూమిని సేకరించి, వారికి పరిహారం అందించారు. అయితే, సుమారు 80 మంది అసైన్డ్ భూమి పట్టాదారులు భూసేకరణలో అక్రమణాలు జరిగాయని ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యక్తుల పేర్లు భూ రికార్డులలో నమోదు లేకపోయినా, వారికి పరిహారం అందింది. అలాగే, కొంతమంది తమ భూమి విస్తీర్ణం కన్నా అధిక పరిహారం పొందారని పేర్కొన్నారు.ఈ అవకతవకలపై లోతైన విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషన్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.

# ప్రజా సమస్యలపై డిప్యూటీ మేయర్ పాదయాత్ర.

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సాయి నగర్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ , స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలపై పాదయాత్ర చేసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని చేయాలనీ డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. వారు మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ ప్రవీణ్, నాయకులు సాంబశివా రెడ్డి, జలగం చంద్రయ్య,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో దసరా కిక్కు 40 కోట్ల మద్యం అమ్మ కాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 15:



దసరా పండుగను పురస్కరించుకొని మెదక్ జిల్లా వ్యాప్తంగా 49 వైన్సులు, 4 బార్లలో ఈనెల 1 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు 43 వేల కాటన్ల లిక్కర్ విక్రయాలు జరగగా,63,500 కాటన్ల బీర్లు అమ్ముడు పోయాయి. వీటి ఖరీదు 40 కోట్లుగా అధికారులు చెబుతున్నారు. గత ఏడాదితో పోలేస్తే ఈ ఏడాది మరో రూ.8 కోట్ల మద్యం విక్రయలు అధికంగా జరిగాయి.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు




ప్రజాగొంతుక,చౌడాపూర్:

ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల,నారికేళం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం బీద కుటుంబం లో పుట్టి ఏదైనా సాధించాలి అనే పట్టుదలతో పేపర్ వేస్తూ,తల్లి బీడీలు చుట్టడం తో జీవనం గడుపుతూ కష్టపడి చదివి మిస్సైల్ మ్యాన్ శాస్త్రవేత్త గా, పేరు ప్రఖ్యాతులు సంపాదించుకునీ,భారత దేశ రాష్ట్రపతి గా,దేశ సేవ చేసి,విద్యార్థులకు మంచి సూచనలు ఇస్తూ,మచ్చ లేని మనిషి గా పేరుగాంచిన వ్యక్తి, కనుక ఈ ఆయన పుట్టిన రోజును అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.అందుకు భారత ప్రభుత్వం చే అత్యున్నత పురస్కారం "భారతరత్న "అందుకున్న మహోన్నత వ్యక్తి స్వర్గీయ డా"అబ్దుల్ కలాం.వారి ఆశయాలను మనందరం ముందుకు తీసుకు వెళ్ళాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సర్వమంగళ,ఉపాధ్యాయులు మల్లప్ప,వెంకటయ్య, పాండురంగయ్య చారి,హన్మయ్య,శివప్రసాద్, రామక్రిష్ణ శశిదర్, ఇస్మాయిల్, శ్రీలక్ష్మి, సౌజన్య, రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల పాటు సాగనున్న విహారయాత్ర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పాపికొండల పర్యాటక సందడి మొద లైంది.వరదల సీజన్ ముగియడంతో ఏపీలోని కాకి నాడ పోర్టు అధికారులు పర్యాటక సీజన్ కు పచ్చ జెండా ఊపారు.పాపికొండల లాంచీల నిర్వాహకులు దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి. పాపికొండల విహారయాత్రను పునఃప్రా రంభించారు. దీంతో గత రెండు రోజులుగా ఏపీలోని ఏఎస్ఆర్ జిల్లా వరరామచంద్రాపురం మండలం పోచవరం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది.గతంలో పాపికొండల విహారయాత్రలో గోదావ రిలో జరిగిన పలు ప్రమాదాలనేపధ్యంలో ఏపీ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి రక్షణ చర్యలతో పాపికొండల విహారయాత్ర నిర్వహిస్తున్నా మని నిర్వాహకులు తెలిపారు.లాంచీలో వెళ్లే పర్యాట కులు ముందుగా తమ గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. అలాగే పర్యాటకులు లైఫ్ జాకెట్లను తప్పక ధరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాలతో లాంచీలో పూర్తిగా మద్యాన్ని నిషేధించారు.కేవలం శాకాహార భోజనం మాత్రమే అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని జిల్లాల నుంచి పాపికొండ యాత్రకు వెళ్లేందుకు పర్యాటకులు ఎంతో ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ఈ తెలంగాణలోని భద్రాచలం ప్రాంతం నుంచి పాపికొండల యాత్రకు వెళ్లే పర్యాటకుల కోసం తెలం గాణ పర్యాటక వెబ్సైట్లో బోటింగ్ టికెట్లు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750 చొప్పున టికెట్ ధర నిర్ణయించగా భద్రాచలం నుంచి ఏపీలోని వరరామ చంద్రపురం మండలం పోచారం వరకు వాహనంలో ఒక్కొక్కరిని తీసుకెళ్లి,తీసుకొచ్చేందుకు రూ.300 చెల్లించాల్సి ఉంటుందని స్థానిక నిర్వాహకులు తెలిపారు. భద్రాచలం కేంద్రంగా పలువురు ఏజెంట్ల వద్ద టికెట్లు అందుబాటులో ఉంటాయి.

# ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొని రండి.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది చిన్న చిన్న కారణాలు,సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని,తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కోరారు.ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాధ పెట్టాయని,క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ,బందోబస్తులు,వరదల సమయంలో విధులు,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం,గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు.దురలవాట్లకు దూరంగా ఉంటూ,మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి తెలుకున్నారు.వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

# శివారు మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి పరుస్తా...

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ..
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 2 కోట్ల 26 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, వీధిదీపాలు, ఓపెన్ జిమ్ వంటి పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా అపర్ణ పామ్ మెడోస్, మొదటి వార్డు ప్లాట్ నెంబర్ 90 వద్ద 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు, 10 లక్షల రూపాయలతో ఒకటవ వార్డులో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, 70 లక్షల రూపాయలతో నూజివీడు,ఐదవ వార్డులో ఏర్పాటు చేయనున్న వీధి దీపాలు, దాదాపు 25 లక్షల రూపాయలతో ఏడవ వార్డులో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, ఎనిమిదవ వార్డులో 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు సమీపంలో 49 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపనలు చేసారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని రానున్న రోజుల్లో శివారు మున్సిపాలిటీలను మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు శంభీ పూర్ కృష్ణ, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, చింతల రవీందర్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, ఇంచార్జి ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు ప్రవీణ్, సుంకరి, కిట్టు, సన్న రాజు, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, కాలనీవాసులు మహేష్, సుభాని, శ్రీరామ్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుంకర కిట్టు, రామభద్ర రాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, యోగేష్ పటేల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన

# వారిని తక్షణమే శిక్షించాలి

ఎస్సీ ఎస్టీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్షం జనార్ధన్
ప్రజా గొంతుక ప్రతినిధి : ఆత్మకూర్ అక్టోబర్15



వరంగల్ జిల్లా దేశాయిపేటలో దసరా పండుగ రోజున మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్షం జనార్ధన్ తెలిపారు ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం కూడా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసినట్టు గుర్తు చేశారు అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పండుగ రోజు ఇలా ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా కఠినమైన చట్టాలను రూపొందించాలన్నారు ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎస్సీ,ఎస్టీ,బిసి మేధావులను అందరిని కలుపుకొని ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# కుక్కల బాబుకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్




మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇందిరానగర్ కాలని నివాసి కుక్కల బాబుకు బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు అందజేశారు. కూరగాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న కుక్కల బాబు గత రెండు సంవత్సరాలుగా గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్నారు. బాబు భార్య కూడ అనారోగ్యంతో చనిపోవడం వలన కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మంగళవారం కుక్కల బాబు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జి.వి.రామన్ పుట్టినరోజున ప్రారంభించిన మార్పు స్వచ్ఛంద సంస్థ రెండు వసంతాలు పూర్తి చెసుకుందని, గత రెండు సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కుక్కల బాబుకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు జి.వి.రోషన్, ఆదూరి ప్రేమ్ కుమార్, పోన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికీ కామారెడ్డి మున్సిపాలిటీకి 215.మిషన్ భగీరథ నల్ల నీళ్లు సరఫరా. జిల్లా కలెక్టర్.





ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 16.అక్టోబర్ 24.

వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద పైప్ లైన్ పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగిపోయాయని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓ కు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టు ల పనులు అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డి.ఎఫ్. ఒ. ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్ లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్ లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటీకి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యత లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. నిజామాబాద్ కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షిద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను అధికారులు సందర్శించాలి.

అధికారులకు జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్. సూచన. ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 16.అక్టోబర్ 24.




సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ. లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు చేయాలని, ఆంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని ఆంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తు లను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌస్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట,పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్దులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పని సరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనం లను కలెక్టర్ వంట గది లో పరిశీలించారు. భోజనానికీ ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. తదితరులు పాల్గొన్నారు.

# గార్బీ ఉత్సవాల్లో కొలన్‌హన్మంత్‌రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం డివిజన్ నాయకులు ఎండీ. లాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్మీ ఉత్సవాలలో పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, ధమ్మని శ్రావణ్ కుమార్,అవిజె జేమ్స్, పండరి రావు , శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్, రహీమ్ ,ఖలీమ్ , గురువా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ %డ% పీజీ కళాశాలల యాజమాన్యాలు చేపట్టిన డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ కు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘంగా మద్దతు తెలియజేస్తూ చౌటుప్పల్ లో నిర్వహించిన ర్యాలీ, ఆర్డీవో కార్యలయం ముందు ధర్నా లో ఎస్ ఎఫ్ ఐ చౌటుప్పల్ మండల కమిటీ పాల్గొనడం జరిగింది.

# నేడు దేశాయ్ బీడీ కంపెనీ ముందు

## ధర్నా. సీఐటీయూ. నాయకులు. చంద్రశేఖర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 16.అక్టోబర్ 23.



దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా మన కష్టం మనకు కావాలని రేపు అనగా 16వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశ బీడీ కంపెనీ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారా?నాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కాబట్టి కార్మికులు ఇవన్నీ పక్కకు పెట్టి మన నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయల దోపిడిని అరికట్టడానికి జరిగే ధర్నాను జయప్రదం చేయాలి జిల్లాలో ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ 16 నాడు సిరిసిల్లా రోడ్ లోని దేశ బీడీ కంపెనీ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ఈ ధర్నాకు హాజరై కార్మికుల పక్షాన నిలవాలని కోరుతున్నాం కే చంద్రశేఖర్ సిఐటియు బీడీ సిగార్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు

# మూసికి తగిన వరద. .గేట్లు మూసివేత..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 15 నల్లగొండ జిల్లా

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం.మూసీ ప్రాజెక్ట్ కు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు తగ్గుముఖం పట్టడంతో సోమవారం ప్రాజెక్టు అధికారులు దిగువ నీటి విడుదల పూర్తిగా నిలిపివేశారు. హైదరాబాదు నగరంతో పాటు మూసి ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మూసి ప్రాజెక్టుకు సోమవారం కేవలం 994 క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసి ప్రాజెక్టులో సాయంత్రం వరకు నీటిమట్టం 644.50 ఉందని ప్రాజెక్టు అధికారి ఉదయ్ తెలియజేశారు..

# రక్తదానంచేయండి,నిండు జీవితాన్నికాపాడండి



గంజిపేట వంశీ కుమార్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేట్,హాస్పిటల్,నందు రేవులపల్లిగ్రామానికి చెందిన పూజిత అనే యువతికిఅనారోగ్యకారణాలరీత్యా(అవసరాల నిమిత్తం) ఆయువతి కి రక్తంతక్కువఉండడం వల్ల బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా విషయం తెలుసుకున్న గద్వాల పట్టణంలోని గంజిపేట కాలనీకి చెందిన వంశీ కుమార్ అనేయువకుడువెంటనే సకాలంలో స్పందించి ఆ యువతి పూజితకు మంగళవారంహాస్పిటల్ కివెళ్లిరక్తదానంచేయడం జరిగింది. ఆ యువకుడు ఆ యువతి ఆయుష్షు ఆరోగ్యం ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలనివారితల్లిదండ్రులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.స్వచ్ఛందంగా సహృదయంతో రక్తదానం చేసిన వంశీ కుమార్ కు ఆ యువతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలుతెలియజేశారు. ఈ సందర్భంగా వంశి కుమార్,మాట్లాడుతూ,రక్తదానంచేయండి,నిండుజీవితాన్నికాపాడండి అనియువకుడుపేర్కొన్నారు.ప్రతి రక్తపుబొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తిచేసుకోవచ్చుగానీ,రక్తాన్నిమాత్రం ఎవరో ఒకరు దానం చేయడంవల్లేపొందవచ్చని గంజిపేట వంశీ కుమార్ తెలియజేశారు.

# పెద్దపల్లి జిల్లాలో పత్తి కొనుగోళ్లకు రంగం సిద్ధం

జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులలో 2024 25 వ సంవత్సరంనకు గాను కనీస మద్దతు ధరపై భారత పత్తి సంస్థ వారు పత్తిని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారని పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఖరీఫ్ 2024-25 సీజన్ కు గాను సుమారు 51,000 ఎకరాలలో పత్తి పంట సాగైనదని దాదాపు 4,70,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా కలదు.పత్తి పంట ఈ నెలాఖరు నుంచి మార్కెట్కు తీసుకురావడం ప్రారంభం అవుతుందని తెలిపారు.జిల్లాలో 3 మార్కెట్ల పరిధిలో 4 జిన్నింగ్ మిల్లులు అనగా పెద్దపల్లి మార్కెట్ పరిధిలో రెండు, సుల్తానాబాద్ మార్కెట్ పరిధిలో ఒకటి, మరియు కమాన్పూర్ మార్కెట్ పరిధిలో ఒకటి జిన్నింగ్ మిల్లులు కలవు.జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని జిమ్మింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేయడం జరిగినది.పత్తి కనీస మద్దతు ధర 7521 ఒక క్వింటాల్కి (8% తేమ) నిర్ణయించబడినది. ప్రైవేటుపరంగా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిసిఐ వారు కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు ఏర్పాట్లు చేయుటకు సర్వం సిద్ధంగా ఉన్నారు.సీసీఐ వారు పత్తి యొక్క తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉంటే మాత్రమే పత్తిని కొనుగోలు చేయుదురు.కావున జిల్లాలోని పత్తి రైతులందరూ ఇట్టి విషయాన్ని గమనించి పత్తి యొక్క ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు తమ పత్తిని ఎనిమిది నుంచి 12% తేమ ఉండేటట్టు చూసినట్లయితే, అట్టి పత్తిని జిల్లాలోని నాలుగు జిన్నింగ్ మిల్లు కేంద్రాల వద్ద సిసిఐ ద్వారా కొనుగోలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు



## గంగారం న్యూస్ ప్రజా గొంతుక కొరత ఆసరాగా. కొరత ఆసరాగా.. గంగారం మండలంలో

నైరుతి పలకరించగానే రైతాంగం ఒక్కసారిగా సాగులోకి దిగుతుంది. దాంతో సీజన్ ఆరంభంలో కొంత విత్తన కొరత ఏర్పడేల చేస్తూ. ఇదే అదనుగా దళారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టేందుకు రంగంలోకి దిగుతున్నారు. నకిలీ విత్తన వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారు దీనికి వ్యవసాయ అధికారులు దళారులు కుమ్మక్కై దళారులు ఇస్తున్న సొమ్ముకు ఆశపడి ఇక్కడున్న రైతులను మోసం చేస్తూ దళారులకూ కొమ్ము కాస్తున్నారు దీనివల్ల ఇక్కడున్నటువంటి ప్రజలు రైతులు చాలా నష్టపోతున్నారు అధికారులకు ఎన్నోసార్లు రైతులు మొరపెట్టిన కూడా ఎటువంటి స్పందన లేదు అగ్రికల్చర్ ఆఫీసర్ల వల్ల ఇలాంటి నష్టాలు ఎన్నో జరుగుతున్నాయి ఎందుకంటే గంగారం మండలం వాళ్లంతా అమాయకులుగా ఉండడం వాళ్ళ అవసరాన్ని ఆసరాగా చేసుకుని దళారులు ఆఫీసర్లు వాళ్లపై నడ్డి విరిగేలా ధరలు పెంచుతూ నకిలీ విత్తనాలు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు దీనిని పై వ్యవసాయ అధికారులు, ఎమ్మటే గమనించి ఇక్కడున్న అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుట్టున్నారు


# మలల ఆత్మగౌరవ సభ




ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావిప్రతినిధి/అక్టోబర్ 15:-

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో అక్టోబర్ 27న నాగర్ కర్నూలు ల్ జరిగే మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్ ను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేట్టి విడుదల చేశారు.ఈ సభకు చిన్నంబావి మండలం నుంచి మాల విద్యార్థులు, మహిళలు, మాల ప్రజాప్రతినిధులు, యువకులు,పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.%బాజ% ల ఐక్యతనే దేశ ఐక్యత అన్ని తెలిపారు %బాజ% వర్గీకరణ చేయడం అంటే రాజ్యాంగ విలువలను తుంగలో తోకడమే అనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జ సహదేవుడు, జిల్లా నాయకులు బీ.నాగరాజు,కొప్పునూర్ మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు తలారి వెంకటేష్,%ు%. నరసింహ, మాల ఉద్యోగులు విష్ణు,వెంకటస్వామి,చేనాకేశాలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా పాస్ బుక్ పోయింది



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందినఈ క్రింద ఉన్న వారు వలిగొండ నుండి భువనగిరికి వెళుతున్న సమయంలో నా దగ్గర ఉన్న పట్టా పాస్ బుక్ పడిపోయింది ఎవరికైనా దొరికిన యెడల మాకు సమాచారం ఇవ్వగలరని వారు విజ్ఞప్తి చేశారుమిర్యాల లక్ష్మమ్మ భర్త బీరయ్య.బిసి కురుమ గ్రామం సుంకిశాల మండలం వలిగొండ జిల్లా యాదాద్రి భువనగిరి సెల్ నెంబర్. 9704051.033 గల నెంబర్ కు ఫోన్ చేయగలరు అని తెలిపారు

# నూతన ఓటరు నమోదుకు వివిధ పార్టీల చొరవ చూపాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి
మేడ్చల్-మల్కాజిగిరి ప్రజా గొంతుక



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వార్డు మెంబర్ల సహాకరంతో 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టరు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టరు మాట్లాడుతూ జిల్లా 18 ఏళ్లు నిండిన యువత శాతం ఎక్కువగా ఉన్నప్పటికి, ఓటరు నమోదు శాతం పెరగడం లేదని అన్నారు. ఇందుకు గాను వార్డు మెంబర్ల భాగస్వామ్యంతో యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా చూడాలని పార్టీ ప్రతినిధులను కోరారు. జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. భారత ప్రభుత్వ ఎన్నిక కమీషన్ సూచనల మేరకు జిల్లాలో ఓటర్లకు అనుకూలంగా ఉండేలా, 1500 మందికి ఒక పోలింగ్ బూతు ప్రకారం జిల్లాలో అదనంగా 38 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అదనంగా నియోజక వర్గాల వారిగా మేడ్చెల్ నందు 21, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్ లో 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంతో, ప్రస్తుతం జిల్లాలో 2435 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. ఓటర్లకు సమీపంగా, సౌకర్యవంతంగా ఉండేలా పరిశీలించి ఈబూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల నంబర్ల సవరింపులో కొన్ని బూతుల నంబర్లు మారుతాయని, బూతు పోలింగ్ అధికారులు ఈ మార్పు పై ఓటర్లకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలను పరిరక్షిస్తాం మత్స్యకారులకు అండగా ఉంటాం.





ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

తెలంగాణ మత్స్య శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని చెరువుల, కుంటల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రాంతంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి అవుతున్నాయని, దీనివల్ల తమ ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పలువురు మత్స్యకారులు సభలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గతంలో పాలించిన శాతవాహనులు, కాకతీయులు, నైజాంల కాలం నుండి తెలంగాణలో గొలుసు కట్టు చెరువులు ప్రత్యేకతను సంచరించుకున్నాయని చెప్పారు. ఇవి మనకు ప్రకృతి ప్రసాదించిన వరం అని ఎమ్మెల్యే అన్నారు. రైతులు, మత్స్యకారులు, అలాగే వీరిపై ఆధారపడి ఎంతోమంది చెరువుల వల్ల ఉపాధి పొందుతున్నారని అన్నారు. గ్రామాలలో భూగర్భ జలాలు పెంపొందించడానికి, వర్షపు నీరు, వరదలు సైతం ఊర్లలోకి రాకుండా చెరువులు లోకి వెళ్లే విధంగా పూర్వీకులు వీటిని నిర్మించారని చెప్పారు. కానీ అవి ప్రస్తుతం ఆక్రమణలకు గురి కావడం వల్ల ఎన్నో విధాలుగా నష్టం జరుగుతోందని తెలిపారు. తమ ప్రభుత్వం వీటిని పరిరక్షిస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక పోతుందని విమర్శించారు. చెరువులు, కుంటలను పరిరక్షిస్తామని, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ల నిబంధనలను అమలు చేస్తామని, మూసి నదిలో నీళ్లు కొబ్బరి నీళ్ళలా తయారు చేస్తామని ప్రగల్బాలు పలికిన కెసిఆర్, కేటీఆర్ లు ఇందుకోసం జీవోలు జారీ చేసి గత పది సంవత్సరాలుగా పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుండగా ఒకరిద్దరు బాధితులను పట్టుకొని మొసలి కన్నీరు కారుస్తున్నారని, కావాలని రాద్ధాంతం చేస్తున్నారని ప్రజలు వీటిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి మంచి పనికి అడ్డు పుల్లలు వేయడమే బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారని విజయ రమణారావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మిణుపల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దా న్నాయక్ దామోదర్ రావు,డిఎఫ్ఓ భాస్కర్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, స్థానిక మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి గరిగే శ్రీనివాస్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ లీడర్లు, తహసీల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా
మేడ్చల్-మల్కాజిగిరి ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్)రాధికా గుప్తా అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిజిపిఎస్సి గ్రూప్ -1రాత పరీక్ష పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్,రూట్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారి వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఏలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక అంశము నియమ నిబంధనల ప్రకారం చేయాలని, మీకు కేటాయించినంత వరకు మాత్రమే మీరు మీ విధులను నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. ఛీఫ్ సూపరింటెడెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ గ్రుప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలను సూచించారు. భద్రత పోలీసు శాఖ వారితో, నిరంతరాయ విద్యుత్తు, త్రాగునీరు సంబంధిత శాఖల అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు ఒకరోజు ముందుగానే మీకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాలన్నారు. పరీక్షా సెంటర్లలోరూట్ మ్యాప్ లు, సైన్ బోర్డ్స్, సీటింగ్ అరేంజ్ మెంట్ వంటి వాటిని సరిగా ఉన్నాయా అని పరిశీలించాలి. ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరి మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేసారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులకు అందించే డైరీ ప్రకారం టైమ్ టు టైమ్ సరైన విధంగా విధులు నిర్వహించాలని అన్నారు.

# మౌంట్‌పతల్సుపర్వతాన్నిఅధిరోహించినకనగర్తి విద్యార్థి

ప్రజా గొంతుక న్యూస్/ఓదెల



సోమవారం రోజున హిమాచల్ ప్రదేశ్ మనాలి లోని 14600 ఫీట్స్ (4250 మీటర్స్ ) కలిగిన మౌంట్ పతల్సు పర్వతాన్ని లెంకల మహిపాల్ రెడ్డి (అంతర్జాతీయ పర్వతారోహకుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ఫిజికల్ డైరెక్టర్) దీకొండ శివరామకృష్ణ కొచ్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు పాల్గొనగా,శ్రీ చైతన్య డిఫెన్స్ %ఽ% స్పోర్ట్స్ అకాడమి కరీంనగర్నుండి ఆడెపు వినయ్ కుమార్ పాల్గొన్నారు. యస్ ఫర్ లైఫ్ సే నో టు డ్రగ్స్ ఆంటీ అనే టీమ్ తో పర్వతాన్ని అధిరోహించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టఆత్మకంగా చేపట్టిన డ్రగ్స్ కు నో చెప్పండిఅనే నినాదాన్ని ఎంతో మంది యువతకు మాదాక ద్రావ్యాల పట్ల అవగాహన అందించే దిశగా పర్వతాన్ని అధిరోహించడం జరిగిందని. పర్వతారోహనకు దాదాపు 12 గంటల సమయం పట్టిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆడెపు వినయ్ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి , శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి , డిఫెన్స్ %ఽ% స్పోర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను తక్షణమే రద్దు చేయాలి

చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :
అక్టోబర్ 15: నల్గొండ జిల్లా






యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి, రామన్నపేట కొమ్మాయిగూడెం పరిసర ప్రాంతంలో నిర్మించా బోతున్నటువంటి ఆదాని అంబుజా కాలుష్య సిమెంటు పరిశ్రమలను వ్యతిరేకిస్తూ ఈరోజు అఖిలపక్షం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ పర్యావరణాన్ని దెబ్బతీసి వేలాదిమంది ప్రజల ప్రాణాలను తీసే ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను తక్షణమే రద్దు చేసుకొని ఈనెల 23న జరిగే ప్రజా అభిప్రాయ సేకరణను అడ్డుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు మేధావులు యువకులు మహిళలు కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని మన ప్రాంతంలో ఇలాంటి ఏ ప్రజల ప్రాణాలను తీసే కాలుష్య పరిశ్రమలు వచ్చిన అడ్డుకోవడానికి ప్రాణాల సైతం లెక్కచేయకుండా సిద్ధం కావలసిన అవసరం ఉన్నది రామన్నపేట చిట్యాల మండల పరిధిలో అనేకమైన గ్రామాలు దుమ్ము ధూళి దట్టమైన పొగలు తోటి ప్రజల ప్రాణాలు తీసే ఈ కంపెనీని వ్యతిరేకంగా చిట్యాల రామన్నపేట మండలాల ప్రజలందరూ పెద్ద సంఖ్యలో ప్రజా సేకరణ అడ్డుకోవడానికి వేలాదిగా తరలిరావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రం, టిఆర్ఎస్ ,బిజెపి, బీఎస్పీ, కాంగ్రెస్ ,ప్రజా సంఘాల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా ఖో ఖో పోటీలకు దొమ్మటి అనిత ఎంపిక



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అక్టోబర్ 8వ. తేదీన నల్గొండలో జరిగిన ఖేలో ఇండియా సబ్ జూనియర్స్ మరియు జూనియర్ జాతీయస్థాయి ఖో ఖో ఖేలో ఇండియా లిగ్ 2004 ఎంపిక పోటీలలో సూరిపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దొమ్మటి అనిత తమ ఆత్యుత్తమ ప్రతిభా కనబర్చి ఖో ఖో లిగ్ పోటీలకు ఎంపికైనట్లు సూరిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ,భత్తుల పరమేశ్వర్ తెలిపారు ఈ జాతీయ స్థాయి ఖేలో ఇండియా లీగ్ పోటీలు తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ లో అక్టోబర్16 నుండి అక్టోబర్ 18 వరకు జరుగుతాయని పీడీ సుజాత తెలిపారుఅనిత జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేటట్లుగా మంచి శిక్షణ ఇచ్చిన , కోచ్ కోట రాంబాబు ,ని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ అభినందించారు జాతీయస్థాయి లీగ్ పోటీలకు ఎంపికైన అనితను సూరిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్ మరియు మాజీ ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాస్ ,లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రజియా, ఉపాధ్యాయులు , కిషన్ రావు ,శ్రీనివాస్, జోగయ్య, కుమారస్వామి, ప్రభాకర్, నాగేశ్వర్, శ్రీనివాస్ ,పండరీబాయి, ,జ్యోతి
రవి ,మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు



# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు**

**గంజాయి తో పాటు గుడుంబా నివారణకు చర్యలు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**






జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లాలోని విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు.విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు,డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు.చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆప్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ పేషెంట్ విధుల సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తే కఠిన చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**






ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి ,మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు, వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఔట్ పేషంట్ చాంబర్ లలో లిస్ట్ పేర్కొన్న ప్రకారం 4 వైద్యులు 12.40 నిమిషాలకు అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కలెక్టర్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.వివిధ డాక్టర్లు ఏ రకమైన లీవ్ లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారులీవ్స్ గురించి ముందుగా సూపరింటెండెంట్ కి ఇన్ఫర్మేషన్ ఇచ్చి సాంక్షన్ చేయించుకోవాలని తెలిపారు.విధులకు హాజరుకాని వైద్యులు తనను కలెక్టరేట్లో సాయంత్రం 4 గంటలకు కలవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని, ఔట్ పేషెంట్ విధుల సమయంలో వైద్యులు తమ ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయడానికి కూడా వెనకాడమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు నరకం చూపిస్తున్న ఏరియా ఆసుపత్రి

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



హుజూరాబాద్ ఏరియా దవాఖానలో ఇప్పుడు వైద్యులు లేక గర్భిణీ స్త్రీలు తల్లడిల్లిపోతున్నారు.ప్రతి నెలా 180 నుంచి 200 కాన్పులు చేసి రికార్డులు సృష్టించిన ఈ దవాఖానకు ఇప్పుడు కాన్పులకు వెళ్లాలంటేనే గర్భిణులు హడలిపోతున్నారు. మత్తు డాక్టర్ అందుబాటులో లేక గంటల తరబడి పురిటి నొప్పులు భరిస్తూ నరకయాతన పడుతున్నారు. సోమవారం ఆరుగురు గర్భిణులకు కాన్పులు చేయకపోవడంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు వారంతా నరకం చూశారు. వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు గర్భిణులు సోమవారం ఉదయం 8 గంటలకు దవాఖానకు వచ్చారు. 12 గంటలకు ఆపరేషన్ చేసేందుకు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కానీ, మత్తు వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ఆయన వచ్చే వరకు వారు అలానే బెడ్‌పై ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారికి యూరిన్ కేథటర్ వేయడం, నొప్పులు పెరగడంతో గర్భిణుల అవస్థలు అన్నీ ఇన్నీకావు. ఏడు గంటలపాటు వారంతా నరకం అనుభవించారు. ఈ క్రమంలో ఓ గర్భిణి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య డ్యూటీ డాక్టర్ ఒకసారి వచ్చి పరిస్థితిని చూశారు. మత్తు వైద్యులు లేరని, వచ్చిన తర్వాత ఆపరేషన్లు చేస్తామని చెప్పి వెళ్లిపోయారు. దీంతో గర్భిణుల బంధువులు మీడియాకు సమాచారం ఇచ్చారు. మీడియా అక్కడికి రావడం, బంధువులు ఆందోళనకు దిగితే తప్ప వైద్యుల్లో కదలిక రాలేదు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో మత్తు వైద్యుడిని పిలిపించి రాత్రి 8:30 గంటలకు కాన్పులు చేశారు.

## మండలంలోని చివరి సాగు భూములకు తాళిపేరు కెనాల్ నీళ్లు అందించాలి

**సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



మండల పరిధిలోని వైట్ నాగారం గ్రామానికి చివరి సాగు భూములకు తాళి పేరు ప్రాజెక్టు నీళ్లు అందించాలని అంజుపాక పోడు సాగుదారులకు త్రీ ఫేజ్ కరెంటు అందించాలని సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం వైట్ నాగారం, అంజి పాక గ్రామాలలో కామ్రేడ్ వేల్పుల చలమయ్య, కామ్రేడ్ కొరస చిలకమ్మ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం 9వ శాఖ మహాసభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోడు భూములకు హక్కు పత్రాల వచ్చిన ప్రతి ఒక్కలకు త్రీఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ప్రగాల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంత ఆదివాసి రైతులు ఆకాశం మీద ఆధారపడి వ్యవసాయాలు సాగు చేస్తున్నారని అదే ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి సున్నం బట్టి నుండి కొత్తపల్లి, కొమనపల్లి వరకు సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించ వచ్చని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు రేట్లు వెంటనే తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ, మాజీ ఎంపీటీసీ ఉబ్బా సిన్నారావు, మాజీ శాఖ కార్యదర్శి వేల్పుల చలమయ్య, కాక కామయ్య, నూతన శాఖ కార్యదర్శి మురం వెంకటేశ్వర్లు, సోయం బాయమ్మ, బాబురావు, సింగయ్య, కనకమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్ మెంట్ ని వెంటనే విడుదల చేయాలి

**/తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల యజమాన్య సంఘం రాష్ట్ర కమిటీ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్ మెంట్ ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల యాజమాన్య సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు చౌటుప్పల్లో టీపీడీపీ ఎంఏ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి ఆర్డీవో ఆఫీస్ ని ముట్టడించం జరిగింది.ఈ సందర్భంగా టిపిడిపీ ఎంఏ ఎంజి యూనివర్సిటీ అసోసిమేట్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా టోకెన్స్ వచ్చినవి 2. 60 కోట్ల పెండింగ్ లో ఉన్నవి 70 లక్షల అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా 4,300 కోట్ల పెండింగ్ లో ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెడితే అప్పటి ప్రతిపక్ష నాయకుడు అయిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మేంట్ ను ఖచ్చితంగా విడుదల చేసి ప్రైవేట్ కళాశాలలను అదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారం చేపట్టి పది నెలలు అవుతున్నధని ఈ పది నెలలగా టిపిడిపి ఎంఏ రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి మరియు మంత్రుల చుట్టూ అనేకసార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతో దసరా సెలవుల అనంతరం నిరవధిక బంధుకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగిందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి నలంద డిగ్రీ, మాతృశ్రీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లమల్లరాజశేఖర్, శ్రీనివాస్, కళాశాలలు ప్రిన్సిపల్ విష్ణుకుమర్ ,మహేందర్ రెడ్డి ఆంజనేయులు ఈ ర్యాలీకి మద్దతు తెలిపినారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బాలరాజు జెబిఎం ప్రతిభ ఒకేషనల్ జంగయ్య సిహెచ్ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె శివ కొండూరు వెంకటేష్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకటేశుని మర్యాదపూర్వకంగా కలిసిన

# యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

ఎర్రుపాలెం పిఎస్ నందు ఎస్సై వెంకటేశు ను మర్యాదపూర్వక కలిసిన యాక్టీవ్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల యాక్టివ్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు మేకల రమేష్, కార్యదర్శి మేకల వరయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు ,వేల్పుల మొహంత్, బాబు ,పల్లె కంటి సుబ్బయ్య ,బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్, ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ, ఈ యాక్టివ్ ప్రెస్ క్లబ్ ద్వారా ప్రజలకు సేవ చేస్తామని, మండల పరిధిలో ఏ గ్రామంలో ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా అక్కడ మేము ఉండి ప్రజలకు మేలు జరిగే విధంగా పోరాడుతామని ప్రజలకు అన్ని విధాలుగా అండ దండలుగా ఉంటూ ప్రజా సమస్యల మీద నిత్యం పోరాడుతామని మేకల రమేష్ అన్నారు.

# ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల బంద్..



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక పోవడం వలన ప్రైవేటు కళాశాల నడపలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు కావలసిన విద్య దృష్టి సారించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనికోరారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట టౌన్ సెక్షన్ నుండి ఫోర్ మెన్ మారపల్లి సంజీవరావు సీనియర్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ దబ్బేట .సంపత్ ,లైన్ ఇన్స్పెక్టర్ చీపతి. కుమారస్వామి లైన్మెన్లు కోడెపాక .ఐలేష్ ,లింగాల. కనకయ్య ,మచ్చగిరి .సుదర్శన్, అసిస్టెంట్ లైన్మెన్లు దొడ్డే భాస్కర్ కోడం రాధాకృష్ణ చల్లా మహేందర్ రెడ్డి గుత్తి సంపత్, మిడుదుల. శ్రీనివాస్ వీరిని జమ్మికుంట టౌన్ సురేష్ చారి రిలీవ్ చేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కంపెనీ ఉత్తర విద్యుత్ కంపెనీ ఉపాధ్యక్షులు అంబాల. వెంకటేశ్వర్లు 327 హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు విజ్జిగిరి. అంజయ్య, లైన్ ఇన్స్పెక్టర్ రాచపల్లి .రాజయ్య, రామంచ. సమ్మయ్య ,సాంబయ్య, అసిస్టెంట్ లైన్మెన్లు గంగారపు. రాజయ్య ,సుగుణాకర్ ,బాకీ సతీష్, పాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## కోణార్క్ ఎక్స్ప్రెస్ లో 10 కేజీల గంజాయి పట్టివేత..



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కోణార్క్ ఎక్స్ప్రెస్ లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఈ తనిఖీల్లో సుమారు 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజ్ శాఖ స్టేషన్ సిబ్బంది రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లో ప్రవేశాలు.

ఐటిఐ ప్రిన్సిపాల్ / కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి నందు నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) లో ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ / కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లో పదో తరగతి పూర్తి చేసుకున్న వారికి అత్యాధునిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు.కోర్సులు, వ్యవధి మరియు ఖాళీల వివరాలుమ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్1 సంవత్సరం %-%40. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్1 సంవత్సరం %-% 40.ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ 1.సంవత్సరం %- 20.%బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్) 2 సంవత్సరాలు %-% 24. అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్2 సంవత్సరాలు %- 24.%మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ 2 సంవత్సరాలు %- 24.ప్రవేశం పొందదలిచినవారు. %హ్ట్ట్జూ://ఈఅ.ంవశ్రీఖఅస్త్రుఆఖ.స్త్రశీజ.అఅ% లో ఆన్లైన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి కి వచ్చి అడ్మిషన్ పొందగలరు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొవాలని ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి ప్రిన్సిపాల్ / కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపినారు.

# కస్తూరి సుశీలమ్మ చిత్రపటానికి

## నివాళులర్పించిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం,గుర్రంపూడు మండలం కొప్పోలు గ్రామపంచాయతీ వాస్తవ్యులు కస్తూరి ఏడుకొండలు తల్లి సుశీలమ్మ, పెద్ద కర్మ లో పాల్గొన్న బిఆర్ఎస్,రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, కస్తూరి సుశీలమ్మ, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, సుశీలమ్మ, మృతి బాధాకరమని వారి మృతి పట్ల సుశీలమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి కృష్ణయ్య, కస్తూరి దుర్గయ్య, అయితే గొని కృష్ణ గౌడ్, కస్తూరి దామోదర్, కన్నేబోయిన అంజయ్య, లక్ష్మీనారాయణ, పగడాల భాస్కర్, పల్లగుట్ట సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అధ్యాపకుల

# శాంతియుత నిరసన ర్యాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలని జిల్లాలో డిగ్రీ అధ్యాపకుల నిరవధిక బంద్ లో భాగంగా రెండవ రోజు కళాశాలల నుండి చౌరస్తా వరకు శాంతియుత ర్యాలి ద్వారా నిరసన వ్యక్తం చేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మూడు సంవత్సరాల విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు.జీతాలు ఇవ్వలేక బిల్డింగ్ రెంట్ లు కట్టలేక అప్పులు తీసుకోచ్చి వాటికి మిత్తి కట్టలేకపోతున్నామన్నారు.తప్పని పరిస్థితుల్లో కళాశాలలు మూసివేసి రొడ్డు ఎక్కలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు.

# తన కొడుకుని కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం 12.10.2024 రోజు దసరా పండుగ సందర్భంగా అప్పలరావుపేట గ్రామంలో కొంతమంది వ్యక్తులు కలిసి మద్యం మత్తులో గ్రామం నడిబొడ్డున బొడ్రాయి ప్రాంతంలో గణేష్ ను, దారుణంగా కొట్టారు 14.10.2024 రోజున మనస్థాపానికి గురై వారి ఇంటి పై గడ్డి మందు తాగి , ఆ విషయం తన తల్లిదండ్రులు కృష్ణవేణి కి చెప్పగా, వెంటనే గణేష్ ని హ నుమకొండలోని చక్రవర్తి ప్రై వేట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి అడ్మిట్ చేసినారు 14.10.2024 రోజున సాయంత్రం 7:00 గంటలకు చికిత్స చేస్తుండగా గణేష్ మృతి చెందాడని డాక్టర్లు వెల్లడించారు పైన పేర్కొన్న వ్యక్తులు తన కొడుకుని కొట్టినారని మనస్థాపనతో గడ్డి మందు తాగి చనిపోయినాడని మృతిని తల్లి బు రుపాటి కృష్ణవేణి ,

ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

# చర్ల మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సుబ్బంపేట బిఎస్ రాజయ్య నగర్ సమీపంలో టు వీలర్ బైక్ మీద చర్ల వైపు వస్తున్న వారు ఎదురుగా వస్తున్న టీఎస్07యు.ఎన్2269 నంబర్ గల ఇసుక లారీని ఢీ కొట్టారు. ఈ సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చర్ల మండల సీఐ రాజు వర్మ చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# జాయింట్ కలెక్టర్ కలిసిన దళిత బంధు సాధన సమితి సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు దళితబందు పై సమాచారం కోసం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కలవడానికి వెళ్లడం జరిగింది కలెక్టర్ అందుబాటులో లేనందున జాయింట్ కలెక్టర్ కలిసి దళితబందు గురించి అడగగా ఇప్పటి వరకు ఏలాంటి సమాచారం లేదని చెప్పారు చీఫ్ సెక్రటరీ నుండి లేదా ఎస్సి కార్పొరేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ నుండి సమాచారం వచ్చేవరకు ఏలాంటి అపోహలు నమ్మకూడదు అని తెలిపారు కొంతమంది వ్యక్తులు పండగ తరువాత దళితబందు వస్తుందని కొన్ని గ్రూపులల్లో బాధితులను మభ్యపెట్టాలని చూస్తున్నారు అలాంటి వాళ్ళ మాటలు నమ్మి మోస పోకూడదాని దళితబందు సాధన సమితి తరుపున లబ్ధిదారులకు తెలియచేస్తున్నాము మనకు హైదరాబాద్ సీఎంఓ ఆఫిస్ నుండి లేదా జిల్లా కలెక్టర్ నుండి దళితబందు పై అధికారిక ప్రకటన వచ్చేవరకు ఎవరి మాటలు నమ్మి మోసపోకూడదాని సాధన సమితి ఇంచార్జి కోలుగూరి సురేష్ తెలిపారు.

# జర్నలిస్టు యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

## రాజన్న సిరిసిల్ల ఎస్పీని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు రాజన్న సిరిసిల్ల సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, మహబూబ్నగర్ కార్యదర్శి గోపాల్, వేములవాడ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్, కార్యదర్శి, నరేందర్, నాయకులు సురేందర్, బిక్షపతి, తోట శేఖర్, చింతల శ్రీనివాస్, షరీఫ్,సత్యం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తా..

ప్రైవేటు , ప్రభుత్వ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తా%ి%ా
హుజురాబాద్ లో వాకర్స్ తో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి.
ఫీజుల్లో రాయితీ కల్పించా..ఎంతో మందికి ఉచిత విద్య' వసతి అందించా%ి%ా
హుజురాబాద్ లో వాకర్స్ తో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలో వాకర్స్ తో సమావేశమై%ి%రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. నిరుద్యోగులకు బాసటగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకనై పోరాడుతానని వెల్లడించారు. 34 యేండ్లలో ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించామని, చాలా మందికి ఉచిత విద్యతో పాటు వసతి కల్పించామని వారంతా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగలతో పాటు విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. కొంతమంది తనపై చేస్తున్న దుష్ప్రచారం కేవలం రాజకీయ విమర్శలే అని కొట్టి పారేశారు. విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉద్దేశంతోనే తాను శాసనమండలి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి గెలిపిస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ యువతకు ఉపాధి మార్గాలు చూపడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్యను అందించాలనే తపనతో పెద్దల సభలోకి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నానని, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలు తీర్చడంతో పాటు వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టభద్రులంతా తనను గెలిపిస్తే చట్టాల రూపకల్పనతోపాటు, నిరుద్యోగ సమస్య నిర్మూలన ఎజెండాగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డిని వాకర్స్ అసోసియేషన్ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధన్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎండి మతిన్, సహాయ కార్యదర్శి శిల్పి శ్రీనివాస్, డైరెక్టర్ మండల యాదగిరి, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వమత సమ్మేళనం భారతదేశం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సర్వమత సమ్మేళనం భారతదేశమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. హిందువుల అతి పెద్ద పండుగ అయిన దసరా ఉత్సవాల్లో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ అన్య మతస్తులు దేవత విగ్రహాలను ధ్వంసం చేయటం సరైనది కాదన్నారు. సర్వమత సమ్మేళనానికి నిలయమైన భారతదేశంలో ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉంటూ ఎవరి మతాలను వారు గౌరవించుకుంటూ పండగలు జరుపుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు

# మాదకద్రవ్యాలు గంజాయి అలవాట్లకు యువత దూరంగా ఉండాలి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :అక్టోబర్ 15:నల్గొండ జిల్లా**



మహిళా, శిశు, వికలాంగుల , వయోవృద్ధుల శాఖ మరియు నల్లగొండ జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో నల్గొండ రైల్వే స్టేషన్ నందు మారకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునగాల నాగిరెడ్డి మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లు మత్తుపదార్థాల దుర్వినియోగం మాదకద్రవ్యాలు గంజాయి అలవాట్లకు గురవుతూ వారి యొక్క జీవితాన్ని ఏదో సరదా కోసం అని ప్రారంభించి వ్యసనంగా మారి వారి యొక్క జీవితాలని నాశనం చేసుకుంటున్నారని ,ఎవరైనా మద్యానికి బానిసై గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు పడితే వారికోసం ప్రభుత్వం డి ఐ అడిక్షన్ సెంటర్ ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని ఎవరైనా మత్తు పదార్థాల వినియోగించినట్లయితే పోలీస్ శాఖ కానీ అదేవిధంగా నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ,100, 1096 నెంబర్ కానీ సమాచారం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ మాస్టర్ నవీన్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అనేది రైలు వ్యవస్థలో ప్రయాణికులు తమ ప్రయాణాలను ప్రారంభించే మరియు ముగించే కీలకమైన ప్రదేశాన్ని సూచిస్తుంది అని మాదకద్రవ్యాలు దుర్వినియోగం మరియు నిర్మూలనకై అన్ని ప్రభుత్వాల శాఖల సమన్వయంతో యువత యొక్క భవిష్యత్తుని వెలుగు నింపడం కోసం ప్రభుత్వం అనేక రకమైనటువంటి కార్యక్రమాలు తీసుకొస్తుందని తెలియజేశారు. ఆర్ పి ఎఫ్ పోలీసులు మాట్లాడుతూ రైలు ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటే తక్షణమే 139 నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల శాఖ అధికారి నాగిరెడ్డి , రైల్వే పోలీస్ స్టేషన్ మాస్టర్ నవీన్ , ఆర్పీఎఫ్ కానిస్టేబుల్స్, హుస్సేన్ , భీమనపల్లి ,శ్రీకాంత్ ,పోలీస్ కళాజాత బృంద సభ్యులు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలు,కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలి

## ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణంలో ఈ నెల 16,17 న దుర్గమ్మ పండుగ సందర్భంగా జనగామ పట్టణంలోని ప్రవేట్ పాఠశాలలు మరియు ప్రైవేట్ కళాశాలలు స్వచ్ఛందంగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి అన్నారు.ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే దుర్గమ్మ పండుగ జిల్లా హెడ్ క్వార్టర్ ఐన జనగామ పట్టణంలో జరుగుతుండటంతో,ఘనంగా ఈ యొక్క పండుగను నిర్వహించాలని జనగామ పట్టణ పెద్దలు ఇతర నాయకుల నిర్ణయం మేరకు పండుగ జరుగుతున్న దృష్ట్యా,పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులతో బంధువులతో అత్యంత మందితో నిర్వహించుకునే పండుగ కావున,ఈ యొక్క పండుగను దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు పట్టణంలోని ప్రవేట్ ఇన్స్టిట్యూషన్స్ సెలవులు ఇవ్వగలరని ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి గా ఎండి ఖలీల్



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎండి ఖలీల్ రెండవసారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా నియమాకం అయినారు. ఎండి ఖలీల్ మాట్లాడుతూ నాకు రెండవసారి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నియామకం చేసిన పెద్దలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారులకు దక్కే హక్కుల కోసం ఉద్యమకారుల హక్కుల కొరకు నిరంతరం పనిచేస్తూ ముందుకు తీసుకపోతానని తెలియజేస్తూ తెలంగాణ ఫోరం పెద్దలకు ఉద్యమ వందనాలు తెలియజేశారు.

# పదవి నుంచి తొలగింపు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన దర్శి సాంబశివరావును పదవి నుండి తొలగించడం జరిగిందని కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలూరి. కోటేశ్వరరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాంబశివరావు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయనపై అనేక ఫిర్యాదులు వచ్చాయని ఈ నేపథ్యంలోనే.. ఆయన నియమాకాన్ని రద్దుచేసి ఆయనను పదవి నుండి తొలగించినట్లు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 15: రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ, ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం వెంకటపూర్ మండలం, పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పలో, మూడవ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రామ్, యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 – వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ (డబ్ల్యూ హెచ్ వి) 2024 ను ఈరోజు 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. డబ్ల్యూ హెచ్ వి, లో మాతో చేరండి" అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తున్న దనీ, 40 మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40 మంది స్టూడెంట్స్ మొత్తంగా 80 మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని తెలిపారు.చరిత్ర సాంస్కృతి సాంప్ర దాయాలు, పర్యాటకం కాకతీయుల చరిత్ర, కాకతీయుల కన్స్ట్రక్షన్, టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్, ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని, తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని, ట్రైనింగ్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతూ ఫీల్డ్ ట్రిప్ లో కూడా చరిత్ర సాంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్డ్ ట్రిప్ లో ఎక్స్ప్లెయిన్ చేయడం జరుగుతుందని, ఇది ఒక మంచి ఎన్టెర్టైన్మెంట్ గా వాలంటీర్స్ కి ఉపయోగపడు తుందని, స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందనీ తెలుసుకోవడం చాలా ముఖ్యమైన దిగా భావించాలని చెప్పారు.ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ రామప్పని దినేష్కో తీసుకురావడానికి ఏ విధమైన ప్రయత్నాలు జరిగినదని విషాధికరించారు.కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ మెంబర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ పుట్టుక దాని విధివిధానాలు పని విధానం ఏ విధమైన పనులు చేశార అనే దానిమీద విశీకరించారు.జిల్లా టూరిజం అధికారి శివాజీ మాట్లాడుతూ, యువ టూరిజం క్లబ్స్ ద్వారా స్టూడెంట్స్ కి పర్యాటక రంగం మీద ఎక్కువ ఆసక్తి కలుగుతూ, వివిధ ప్రదర్శనలు ఇవ్వడం వలన విజ్ఞానం పొందవచ్చని అన్నారు.ములుగు డిగ్రీ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ లత మాట్లాడుతూ, హిస్టరీ స్టూడెంట్స్ కి ఇలాంటి కోర్సెస్ చాలా ఉపయోగపడ తాయని అన్నారు. చివరగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ మాట్లాడుతూ, యువ టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా పరిచయం చేసి దేకో అపన దేశ్ అనే కార్యక్రమంలో భాగంగా మన చుట్టుపక్కల ప్రదేశాలను చూసి తర్వాత వేరే ప్రదేశాలకు చూడడానికి టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ ద్వారా ప్రతి స్కూల్ కాలేజీ లో టూరిజం క్లబ్ క్రియేట్ చేసి పిల్లలకు పర్యాటకం చరిత్ర సంస్కృతి మీద అవగాహన కలిగే విధంగా ఈ క్లబ్స్ నిర్వహిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వహించడానికి ఉపయోగ పడిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాపూర్ రాజు, యోగ టీచర్ యోగి రాంబాబు, రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్ వెంకటేష్ కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్, రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్ హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్ వరంగల్ పింగిలి మహిళా కాలేజీ స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలో ఇస్ట్రీ స్టూడెంట్స్, టూరిజం స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలోని జియాలజి స్టూడెంట్స్ ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్, హైదరాబాద్ జెఎన్టియు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ, పీజీ కాలేజీల ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల వేయాలని

## టిపిటిఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్ జె.నర్సింహరావు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



డిగ్రీ, పీజీ కాలేజీల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి టిపిటిఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీ యజమాన్యాలు గత రెండు రోజులుగా ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల కోసం సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకుటిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్: 2021 నుండి విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. 6,500 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి. సిబ్బంది జీతాలు: బకాయిలు విడుదల కాకపోవడంతో, సిబ్బంది సకాలంలో ఇవ్వలేకపోతున్నామని తెలిపారు.విద్యార్థులు..నష్టం పోతున్నారు.బంద్ నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాలు.. నష్టపోతున్న విద్యార్థులు జిల్లాలో వున్న ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు రావాల్సిన ఫీజు బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళవారం నుంచి జిల్లాలో డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ కళాశాలల సమ్మెకు పిలుపు మేరకు నిర్వహిస్తున్న బంద్ కు సంపూర్ణ మద్దతును తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ %ఢ% లెక్చరర్స్. టిపిటిఎల్ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలపటం జరిగింది ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించడంలేదని, అప్పులు తెచ్చి కళాశాలలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ప్రయివేట్ యాజమాన్యాలు తెలుపుతున్నాయి. జిల్లాలో పెండింగ్ ఫీజు బకాయిలు ప్రభుత్వం నుండి రావాల్సి వున్నదని యాజమాన్యం తెలిపింది. ప్రతీ సంవత్సరం కళాశాలలు నడపడం యాజమాన్యలకు తీవ్ర ఆర్థిక భారం కలుగుతుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని యాజమాన్యాలు చెప్పుతున్నారు చెప్తున్నారు. జిల్లాలో వున్నా ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు తాళాలు వేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు కళాశాలలను నడుపబోమని యాజమాన్యాలు కళాశాలలను బంద్ చేస్తున్నాయి. ఈ బందు వల్ల పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులునష్టపోతున్న విద్యార్థులు..ప్రయివేట్ కళాశాలలు మంగళవారం నుండి నిరవధికంగా బంద్ ప్రకటించడంతో జిల్లాలో డిగ్రీ, పీజీ విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారు. సూర్యాపేట జిల్లాలో కౌన్సిలింగ్ ద్వారా ప్రయివేట్ కళాశాలలో చేరిన విద్యార్థులు ఈ నిర్ణయంతో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే స్టడీ సర్టిఫికెట్ లు ఇస్తామని విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయి. అకాడమిక్ సంవత్సరం నష్ట పోకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు."మూడున్నర ఏండ్లుగా ప్రభుత్వాలు బకాయిలను విడుదల చేయకపోవడంతో, సిబ్బంది ఆర్థిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద మద్దతు కుటుంబాల విద్యార్థులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతన్నలు దళారులను నమ్మి మోసపోకండి కోమట్ల గూడెంలో వరి ధాన్య కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ రాము



ప్రజా గొంతుక న్యూస్ / గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పరిధిలోని కోమట్ల గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గంగారం మండల తాసిల్దార్ రాము ప్రారంభించారు తాసిల్దార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కర్షకులకు అండగ వుంటుందన్నారు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట జి సి సి మేనేజర్ దేవినాయక్, భూర్క యాకయ్య సెంటర్ ఇంచార్జి ఈసం స్రవంతి గ్రామ పెద్దలు దుర్గం కృష్ణ, మెద లక్ష్మణ్ రావు, చెన్నూరి వెంకన్న, సమ్మయ్య, మల్లేష్, మహేందర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గాంధీభవన్లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి సీతక్క దృష్టికి వచ్చిన ప్రధాన అర్జీలు



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 15:తమ భూములు లాక్కున్నారని, తమ గ్రామంలో కొత్త అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, కబ్జాలకు గురైన తమ భూములు తనకే దక్కిలా చూడాలని, తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని, 98 డీఎస్సీ అభ్యర్థులకు టీచర్ ఉద్యోగాలు కల్పించాలని, అవినీతి ఆరోపణలు ఉన్న పలువురు ప్రభుత్వ అధికారులను తొలగించాలని, టిఆర్ఎస్ హయాంలో తమపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు ఆర్జీ దారులు మంత్రి కి విన్నపం తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులుగా తమను గుర్తించాలని, కోర్టు కేసులో పెండింగ్లో ఉన్న ఉద్యోగాల భర్తీని త్వరగా పూర్తి చేయాలని, కుటుంబ అంతర్గత సమస్యలను పరిష్కరించాలి, గత ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అడ్డగోలుగా చేసిన నియామకాలపై విచారణ చేపట్టాలి వంటి పలు సమస్యలను మంత్రి సీతక్క కు వినతి పత్రాల ద్వారా నివేదించారు.పలువురు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖ ఉన్నతాధి కారులకు ఫోన్లో మాట్లాడి, నియమ, నిబంధనలకు అనుగుణంగా అర్జీలకు తక్షణం పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారి చేశారు.

# డిసెంబర్ చివరి నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి.....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:







మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో చందపల్లి, రాంపల్లి కాలని లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతుల (త్రాగు నీరు, విద్యుత్, డ్రైనేజీ) కల్పనకు డి.ఎం.ఎఫ్.టి ద్వారా నిధులు మంజూరు చేసామని, ఈ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశం చేసే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం లబ్ధిదారులు కొత్త గృహాలలో జరుపుకునేలా చూడాలని కలెక్టర్ పెద్దపల్లి కమిషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా నవంబర్ 15 నాటికి రాంపల్లి, చందనపల్లి కాలనీలకు త్రాగునీటి సరఫరా జరగాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరంలో 580 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ ఉన్న 90 ఇండ్ల చివరి పనులు నవంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నవంబర్ చివరి నాటికి లబ్ధిదారులకు ఇండ్ల అలాట్మెంట్ పూర్తి కావాలని అన్నారు. ఓదెల, శ్రీరాంపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు విద్యుత్ సరఫరా మొదలగు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ ఈఈ ఆర్ %ఢ%బీ ను ఆదేశించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డబుల్ రూమ్ ఇండ్ల నోడల్ అధికారి ఈఈ పంచాయతీ రాజ్, ఈఈ పబ్లిక్ హెల్త్, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 73 మంది నూతన టీచర్లకు కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్స్...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

జిల్లాలోని డీఎస్సీ పరీక్ష ద్వారా ఎంపికైన 73 మంది నూతన టీచర్లకు పోస్టింగ్స్ కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన టీచర్లకు పోస్టింగ్ పత్రాలను శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్ష ద్వారా నూతనంగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, వ్యాయామ ఉపాధ్యాయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అక్టోబర్ 9న నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎంపికైన 73 మంది నూతన టీచర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ కేటాయించడం జరిగిందని, వీరు అక్టోబర్ 16న కేటాయించబడిన పాఠశాలలో జాయింట్ కావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జడ్పీ సీఈవో సమక్షంలో పోస్టింగ్స్ కేటాయించామని అన్నారు. మన జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కింద 6 బయలాజికల్ సైన్స్, 3 తెలుగు, 5 హిందీ, 1 ఉర్దూ, 2 పీ.డి, 15 సోషల్, 3 ఇంగ్లీష్, 2 ఫిజికల్ సైన్స్, 7 మ్యాక్స్, 1 ఉర్దూ మీడియం సోషల్, 1 పీఈటీ, లాంగ్వేజ్ పండిట్ల కింద 3 తెలుగు, 2 హిందీ, సెకండ్ గ్రేట్ టీచర్లుగా 13 తెలుగు, 3 ఊర్దూ, 6 స్పెషలైజేషన్ కింద పోస్టింగ్లు ఇచ్చామని వీరికి కేటాయించిన పాఠశాలల్లో రిపోర్ట్ చేసి జాయిన్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ ఉత్సవ పోటీల నిర్వహణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

17వ తేదీ న జిల్లా స్థాయి కళ ఉత్సవ పోటీల నిర్వహణ డి ఈ ఓ మాధవి సమగ్రశిక్ష తెలంగాణ వారి నుండి గత నెల మండల స్థాయి గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు ఇ నెల 17 వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రము లో ని ఎంఆర్సి యందు ఉదయం 10.30 ని నుండి నిర్వహిస్తారని డీఈఓ మాధవి ఒక ప్రకటనలో పేర్కొన్నరు మొత్తం ఆరు అంశం ల లో పోటీలు జరుగుతాయాని దీనిలో ప్రధమ స్థానము సాధించునవారు నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు తెలిపారు.

# పోత్కపల్లి ఏ ఈ ని సన్మానించిన ఆజిరెడ్డి....

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం లోని పొత్కపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఏ ఈ గా పనిచేస్తున్న రాజమల్లు రైతులకు గత ఐదు సంవత్సరాల నుంచి ఎన్నో సేవలు అందించి బదిలీ పై పెద్దపల్లి వెళుతున్న సందర్భంగా వారికి ఘన సన్మానం చేసిన బిజెపి స్టేట్ కౌన్సిలింగ్ సభ్యులు రూపురెడ్డి ఆజిరెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రైతులు గౌతు రెడ్డి తిరుపతిరెడ్డి. కోదాటి చొక్కారావు. శ్రీరాముల కొమురయ్య. రాగిడి రవీందర్ రెడ్డి( మిల్లు) మరియు తదితరులు పాల్గొన్నారు.

